# ఓటు హక్కుపై అవగాహన

మధిర: ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం ఆర్డీఓ గణేష్ తెలిపారు. బుధవారం మధిర ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. విద్యార్థులు ఓటు విలువను తెలుసుకుని ఓటు హక్కు కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయదాసు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, లియో క్లబ్ కో-ఆర్డినేటర్ ఇందిర, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సుజాత, జూనియర్ కళాశాల కో-ఆర్డినేటర్ తావుర్యా పాల్గొన్నారు.




**అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ గణేష్**

# విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం..



మధిర ,ఆగస్టు 30 (జనంసాక్షి)
ప్రభుత్వ డిగ్రీ , జూనియర్ కళాశాల మధిర సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఓటర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో గణేష్ , మరియు ఎమ్మార్వో వెంకటేశ్వరావు హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. ఆర్డీవో గణేష్ ప్రసంగిస్తూ విద్యార్థులందరూ కూడా ఓటు యొక్క విలువను తెలుసుకుని ఓటు హక్కు కోసం ఓటరు గా నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. అలాగే విద్యార్థులందరూ ఉన్నత విద్యాభ్యాసం చేసి మంచి స్థాయిని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ ఎల్ ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయదాసు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, లియో క్లబ్ కోఆర్డినేటర్ ఇందిర,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుజాత , జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.శాహూర్యా, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**మధిర పట్టణం, న్యూస్‌టుడే:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఖమ్మం ఆర్డీవో గణేశ్, మధిర తహసీల్దార్ వెంకటేశ్వరరావు సూచించారు. మధిరలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం ఓటు హక్కు ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానాచార్యులు ఏఎల్ఎన్ శాస్త్రి, బి.జయదాసు, రవి, జ్యోతి, ఇందిర, సుజాత పాల్గొన్నారు.